నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | మే 21, 2024 | www.navatelangana.com



## పిడుగుపాటుకు30 నాటు కోళ్లు మృతి

నవతెలంగాణ-గండీడ్

పిడుగుపాటుకు 30 నాటు కోళ్ల మృతి చెందిన ఘటన మండల పరిధిలోని అసిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం గ్రామానికి చెందిన పాలమూరు అంజయ్య తన వ్యవసాయ పొలం దగ్గర నాటు కోళ్లను పెంచుతూ జీవనం సాగించే వాడని సోమవారం సాయంత్రం పిడుగు పాటుకు 30 నాటు కోళ్ల మృతి చెందాయని సుమారు వాటి విలువ 18 వేల వరకు ఉంటుందని ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన రైతుని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## తొలకరి పలకరింపుతో..రైతన్నలు బిజీబిజీ

నవతెలంగాణ- బాలానగర్

నిన్నటి వరకు దంచి కొట్టిన ఎండలతో అతలాకుతలం అయిన ప్రజలు శుక్రవారం కురిసిన ఒక మోస్తరు వర్షానికి భూమి సదను కావటంతో రైతులు ఆదివారం పొలాలు దున్నేందుకు రైతన్నల సిద్ధ మయ్యారు. ఈనెల 25వ తేదీన రైతులకు అనుకూలమైన కార్తి రోహిణి కార్తీ రావటంతో రైతులు భూములు దుక్కులు దున్నడంతో నిమగ్నమయ్యారు .వచ్చేనెల 8వ తేదీన మృగశిర కార్తి వస్తుందని ముందుగానే రైతులు తమ పొలాలను సదును చేసుకుంటున్నారు. ఆదివారం నుంచి రైతులు దుక్కులు దున్నటంలో నిమగ్నమయ్యారు.



## స్థానిక పోరుకు సమాయత్తం

- 1719 గ్రామపంచాయితీలు, 74 జడ్పీటీసీలకు సమరం
- రిజర్వేషన్ ప్రక్రియ పూర్తికాగానే నోటిఫికేషన్
- ఇప్పటికే ప్రచారంలో ఆశావాహులు
- గ్రామాలల్లో నెలకొన్న సందడి
- హైదరాబాద్ శివారులో ఖరీదైన ఎన్నికలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో రాజకీయ వేడి చల్లారక ముందే వరుసగా ఎన్నికలు జరుగుతున్నాయి. మొదట స్థానిక ప్రజా ప్రతినిధులకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడదలైయ్యింది. ఆ ఎన్నికల కోడ్ పూర్తికాగానే ఎమ్మెల్యే ఎన్నికల నోటిఫికేషన్ విడదల అయ్యింది. నెల రోజుల పాటు ప్రచారం జరిగి ఉద్రిక్త వాతావరణంలో ఎమ్మెల్యే ఎన్నికలు ముగిశాయి. ఆతర్వాత వెను వెంటనే పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. మే 13న పార్లమెంటు ఎన్నికలు ముగిశాయి. తాజాగా స్థానిక సమరానికి తెలంగాణ ప్రభుత్వం అడుగులువేస్తోంది. ఎన్నికల కోసం ఏర్పాట్లు పూర్తి చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. గద్వాల జిల్లాలో 255, వనపర్తిలో 255, నారాయపేటలో 280,నాగర్‌కర్నూల్‌లో 461,మహబూ బ్‌నగర్‌లో 468 గ్రామ పంచాయితీలున్నాయి.74 మండాలు ఉన్నాయి. పంచాయి తీలకు సర్పంచులుగా మండలాలకు ఎంపీటీసీలు అభ్యర్థుల ఎంపిక కావల్సి ఉంది.వార్డులు, ప్రక్రియ పూర్తి చేసుకొని సర్పంచులకు సైతం రిజర్వేషన్ నిర్ణయించాల్సింది. ఈ దిశగా ప్రయత్నాలు అధికారులు చేస్తున్నారు. ముఖ్యంగా బీసీ జనాభా లెక్కించనదే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే.. బీసీలు నష్టపోతారనే వాదన వస్తోంది. 50 శాతం ఉన్న బీసీలు వాస్తవంగా జనాభాకు దగ్గ ఫలితాలు రావడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బీసీ గణన చేయాలన్న ఆలోచనలో ఉంది. ఆలస్యం అయితే స్థానిక ఎన్నికల నిర్వహణ పట్ల విమర్శలు వస్తాయని తెలుస్తోంది. ముందు గ్రామ పంచాయితీలక ఎన్నికలకు నిర్వహించాల్సింది. అయితే గ్రామ పంచాయి తీలకు ఎన్నికలు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిస్తున్నారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుబట్టింది. పారిశుద్యం,తాగునీరు సరఫరా వంటి నిర్వహణ పనులు జరగడం లేదు. ఇక పంచాయితీలకు ఫండ్స్ ఇచ్చే ఎంపీపీ, జడ్పీ చైర్మెన్ వ్యవస్థలు లేకుంటే బడ్జెట్ సమస్య ఉంటుంది. అందుకే స్థానిక ఎన్నికలపై దృష్టి పెడుతున్నారు.ఇప్పటి నుంచి ఆశావాహులు ఇంటింటికి తీరుగుతూ.. సర్పంచుగా గెలిపించాలని కోరుతున్నారు. తమకే అవకాశం వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేలు, మంత్రుల చుట్టూ తిరుగుతూ మద్దతు ఇవ్వాలని వేడుకుంటున్నారు.




జిల్లాలో ఉన్న శాసనసభ,పార్లమెంటుకు జరిగిన ఎన్నికలు ముగిశాయి.ఈ ఎన్నికల కోసమే జనవరిలో జరగాల్సిన స్థానిక సర్పంచుల ఎన్నికలు వాయిదా పడటంతో ప్రత్యేక అధికారుల పాలన గ్రామాలల్లో కొనసాగుతోంది. ప్రత్యేక అధికారుల పాలన ఆరు నెలలకు మించి ఉండరాదు అనేది. అందుకే ఎన్నికల కమిషన్ స్థానిక ఎన్నికలపై దృష్టి పెట్టింది. ఈ దిశగా అడుగులు వేస్తూ... రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేసుకొని ఎన్నికల నిర్వహణకు అడుగులు వేస్తోంది. శాసన సభ, పార్లమెంటు ఎన్నికలను పూర్తి చేసుకొని స్థానిక ఎన్నికల కోసం రాజకీయ పార్టీలు సమాయతం అవుతున్నాయి.

## జ్యోతి రెడ్డి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి :ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబ్ నగర్

హాకీ క్రీడాకారిణి జ్యోతి రెడ్డి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి తొలిసారిగా భారత హాకీ జట్టుకు ఎంపికైన తొలి తెలంగాణ అమ్మాయి జ్యోతిరెడ్డి భారత దేశ హాకీ జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించేందుకు ఒలింపిక్ క్యాంపుకు ఎంపికైంది. ఆయన ఆదివారం హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆమెను కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాకీ క్రీడలో రాణించాలని తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వి.చాముండేశ్వర్నాథ్, హెచ్‌సిఎ అధ్యక్షులు ఎ.జగన్ మోహన్‌రావు,రఘునందన్ రావు, ప్రముఖ సినీ దర్శకుడు వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో 9 ఫిర్యాదులు..



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం మొత్తం 9 దరఖాస్తులు వచ్చాయని ఎస్పీ తెలిపారు. ప్రజా ఫిర్యాదులలో భాగంగా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీ కి తెలియజేసి అర్జీలను సమర్పించారు. వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుదారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు.

## పాఠశాల తనిఖీ



నవతెలంగాణ బాలానగర్

వచ్చేనెల 10వ తేదీ నుండి పాఠశాలలు పునర్ కాబోతున్న సందర్భంగా ముందు జాగ్రత్త చర్యగా బాలానగర్ మండల పరిధిలోని వీరన్న పల్లి ,వీరన్న పల్లి తండా, జాలుగడ్డ జాలుగడ్డ పాఠశాలలను మరుగుదొడ్లను,ప్రహరీ గోడలను, ఇంకుడు గుంతలను మండల అభివృద్ధి అధికారి శరత్ చంద్రబాబు సోమవారం పరిశీలించారు. మరమ్మతులు ఉంటే వేగవంతం చేయాలని ఆయన ఆయా విద్యా కమిటీ చైర్మన్ లను కార్యదర్శిలకు సూచించారు. పాఠశాలలు తెరిచిన తర్వాత ఎలాంటి మరమత్తులు చేయకూడదన్నారు. ఈ లోపల ఇలాంటి లోపాలు ఉంటే సరిదిద్దుకోవాలని ఆయన అన్నారు.

## పది విద్యార్థులకు ఘన సన్మానం



నవతెలంగాణ -మహమ్మదాబాద్

మండలంలోని గాదిర్యాల్ గ్రామానికి చెందిన1) గొల్ల మణిందర్ :10 2) సందొళ్ళ జస్వంత్:9.7, 3) గండిటి స్వామినాథ్:9.2 పదవ తరగతిలో ఇటీవల ప్రతిభ సాధించిన విద్యార్థులను,సోమవారం మాజీ సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఇంక ముందు ముందు ఉన్నత చదువులు చదివి మీ తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి హాజీ,సందొళ్ళ రాములు, గొల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంస్థల బలోపేతం చేస్తాం :ఎమ్మెల్యే యెన్నం



నవతెలంగాణ- మహబూబ్ నగర్

సహకార సంస్థల బలోపేతానికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని యాదవ కమ్యూనిటీ భవనంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మహబూబ్ నగర్ వారి ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో మాదిగ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ద్వారా నిధులు వచ్చినట్లే కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా కురుమ యాదవ సోదరులకు మేలు చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం లో గొర్రెల కోసం కట్టిన డీడీలు ఇప్పించడం జరిగిందన్నారు. ఇంకా ఎవరికైనా రాని పక్షంలో వారి వివరాలు అందిస్తే ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. పూర్వం నుంచి గొర్రె కాపరులుగా తమ కుల వృత్తినే నమ్మి జీవనం సాగిస్తున్న కురుమ యాదవ సోదరులు ఇకపై వారి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. చదువాలనే ఆసక్తి గలవారు ఉంటే వారిని ఉన్నత చదువులు చదివిద్దామని వారి మేధస్సు కోసం సరిపడే విధంగా చదువులు చదివిస్తే వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడి జీవితం లో త్వరగా స్థిరపడతారని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు ఉన్న వ్యవస్థలు చాలా వెసులుబాటు కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు.ప్రభుత్వ రంగమే కాక ప్రైవేట్ రంగంలో కూడా ఎన్నో అవకాశాలు నైపుణ్యం కలిగిన వారికి లభిస్తున్నాయని , టెక్నికల్ విద్యను అభ్యసించేందుకు స్కిల్ డెవలప్మెంట్ లలో ఎన్నో రకాల కోర్సులు మనకు అందుబాటులో ఉన్నట్టు ఆయన వెల్లడించారు. స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన చెప్పారు.ప్రపంచ మారుతుంది ప్రపంచానికి అనుగుణంగా మనం కూడా మారాలని ఆయన సూచించారు. మీ సమస్యలకు ప్రణాళికతో వస్తే ఎంతటి సమస్యనైనా పరిష్కరించేందుకు నేను సిద్ధంగా ఉన్నానని ఆయన హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల స్కీములను మనం తెచ్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు కొనసాగించాలా లేక కొత్త పథకాలు తీసుకుని రావాలా అనే అంశం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు మొదలు పెట్టారని, ఏది కురుమ యాదవ సోదరులకు మేలు చేస్తుందో ఆ పథకాన్ని అందుబాటులో తెచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి అని ఆయన స్పష్టం చేశారు.గత పది సంవత్సరాలుగా గ్రామీణ బ్యాంకు వ్యవస్థ అస్తవ్యస్తం అయిందని బ్యాంకింగ్ వ్యవస్థ అంతా ఇబ్బందికరంగా మారాయన్నారు. కమర్షియల్ ఆర్థిక వ్యవస్థ అయిందని ఆయన ఆరోపించారు.రామన్న రోజుల్లో బ్యాంకింగ్ వ్యవస్థ ఎలా ఉన్న మనకు రావలసిన మన స్కీం లను మనం తెచ్చుకుని మన జీవనం ప్రమాణాలు పెంచుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయంగా కూడా మీకు సముచిత స్థానం ఇప్పించే విధంగా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు అనంతరం గోపాల్ యాదవ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, బాలమణి యాదవ్, కృష్ణయ్య, డాక్టర్ అబ్దుల్ రషీద్, వెంకటేష్ యాదవ్, ఎల్లన్న యాదవ్, లక్ష్మణ్ యాదవ్,గోవర్ధన్ యాదవ్, సాయిలు, నర్సింహులు, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## చరిత్రను సృష్టించాలి : ఎమ్మెల్యే




నవతెలంగాణ-మహబూబ్ నగర్

క్రికెట్ లో మహబూబ్ నగర్ చరిత్రను సృష్టించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.క్రికెట్ పైన మమకారంతో గత కొన్ని రోజులుగా ఎంతో విలువైన సమయాన్ని వినియోగించుకొని, శిక్షకులు చేత క్రికెట్ లో ఎన్నో మెలుకువలు నేర్చుకొన్న మీ అందరికీ భవిష్యత్తు లో క్రికెట్ లో రాణించేందుకు ఉపయోగం ఉంటుంది అని ఆయన చెప్పారు. మన జిల్లాకు రాష్ట్ర రాజధాని అతి సమీపంలో ఉందన్నారు. అవసరమైతే హెచ్‌సిఎ ద్వారా నిపుణులైన కొచ్ ల చేత నాణ్యమైన శిక్షణ ఇప్పించే విధంగా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే హెసిఎ అధ్యక్షులు ఎ జగన్ మోహన్ రావుతో సంప్రదించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అంతే కాకుండా క్రికెట్ మైదానాన్ని పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని హైదరాబాద్ స్థాయిలో క్రికెట్ ను ఇక్కడ అభివృద్ధి చేసుకుంటే ఎంతో మంది క్రీడాకారులకు అవకాశం కల్పించే వాళ్ళం అవుతామన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, చీఫ్ ప్యాట్రన్ మనోహర్ రెడ్డి, రాజశేఖర్, సురేష్, కృష్ణమూర్తి , కౌన్సిలర్స్ పాపారాయుడు, జాజి మొగ్గ నర్సింహులు, మోతిలాల్ , సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, రాజేందర్ రెడ్డి, గట్టు వెంకట్ రెడ్డి కోచ్ అబ్దుల్లా, గోపాలకృష్ణ, మన్నన్, అబిద్ , సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ రానా ప్రతాప్



నవతెలంగాణ హన్వాడ

మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో నిర్వహించే పనులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రానా ప్రతాప్ తెలిపారు సోమవారం మండలంలోని పులిపోనిపల్లిలో చేపట్టిన అమ్మ ఆదర్శ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని పాఠశాలలో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు చేపట్టిన పనులు నాణ్యతతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చేపట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యశోదమ్మ ఎంఈఓ రాజు నాయక్ ఎం పి ఓ వెంకట్ రెడ్డి సి ఆర్ పి కుమార్ గౌడ్ ఏ ఈ సురేష్ కుమార్ పాల్గొన్నారు పాల్గొన్నారు

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

మండల కేంద్రానికి చెందిన చాకలి కృష్ణయ్య(60) అనారోగ్యంతో మరణించారు.కృష్ణయ్య మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి సంతాపం తెలిపారు.అనంతరం కృష్ణయ్య అంత్య క్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో భారస పార్టీ ఉపాధ్యక్షులు రచమళ్ళ యాదగిరి, అభిమన్యు యువసేన ఉపాధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, భీమగాళ్ల నర్సింలు, నవీన్, మల్లేష్, తదితరులు గ్రామస్తులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

**రాజాపూర్:**రాజాపూర్ మండలంలోని నర్సింగ్ తండా గ్రామ పంచాయతీలో రాంచందర్ నాయక్(64) అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం రాంచందర్ నాయక్(64) అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుగుణ శ్రీను నాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్, అభిమన్యు యువసేన నాయకులు వెంకట్ రాథోడ్, రాందాస్ నాయక్, సంతోష్, కృష్ణ, కెస్లీ, శ్రీను, టికు, పురందస్, ధనరాజ్, గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ బోర్డు మేరకు పరీక్షల నిర్వహణ:డీఐఈఓ




నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఈనెల 24 నుంచి జూన్ 1 వరకు నిర్వహించనున్న ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలను బోర్డు ఆదేశాల మేరకు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ ఆదేశించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూ.కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీ.యస్, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లకు పూర్తి స్థాయి శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ, జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 6,585 మంది, రెండవ సంవత్సరం 3,719 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 10,304 మంది పరీక్షలకు హాజరవుతున్నారని పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గం. ల వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు ఉదయం 8:00 గం.లకు మధ్యాహ్నం 1 గం. వరకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్ష వేళలకు ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేసుకోవడానికి వీలుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7:00 గం.లకు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్ లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు తగు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో పరిశుభ్రత, త్రాగు నీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సహాయంతో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, హెల్త్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఆప్ ద్వారా గైర్హాజరైన విద్యార్థుల సమాచారం బోర్డు కు పంపించడానికి TSBIE M-Services app వినియోగం గూర్చి సవివరంగా తెలియజేశారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, కస్టోడియన్లు తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది సందీప్, సాధిక్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో జమ్మును తొలగించి మరమ్మతులు చేయాలి

- సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



నవ తెలంగాణ - వనపర్తి

వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రాజెక్టుల నుంచి సాగునీటి పారుదలకు ఏర్పాటు చేసిన కాలువలలో మొలచిన జమ్మును ప్రభుత్వం తక్షణమే తొలగించి మరమ్మత్తులను నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ సోమవారం ఒక ప్రకటనతో డిమాండ్ చేశారు. బీమా పేస్-2 కాల్వ ప్రారంభం నుంచి చివరి దాకా ఉన్న గ్రామాలలో జమ్ము, పూడికలను తొలగించి, చివరి ఆయకట్టువరకు సాగునీరు సరపరాకు అంత ాయం లేకుండా నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఉద్యమిస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



పెబ్బేరు: మండలం లోని రంగాపురంలో దేవర్ల మషన్న (92) అనా రోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ కార్య కర్తలు బీ.రాంచంద్రారెడ్డి దృష్టికి తీసుకుపోగా, ఆయన వెంటనే స్పంది ంచి వనపర్తి ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా వారు మా నవతా దృక్పథంతో స్పందించి వారి కుటుంబానికి అభయ హస్తం కింద రూ. 5000ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్, పిట్ట నాగేంద్రం, ఆటో బాలస్వామి, పిట్ట రాముడు, దేవర్ల నాగేంద్రం, దేవర్ల బుచ్చన్న పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు



నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. మదనాపురం మండలంలోని ఆయా గ్రామాలలోని లిఫ్టులను పరిశీలించడానికి వచ్చిన ఎమ్మెల్యేను జిల్లా కాంగ్రెస్ మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దీన్,మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్ గౌడ్ అధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు, యువకులు, ఆయా గ్రామాల రైతులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

## క్షయ వ్యాధిపై శిక్షణ

- జిల్లా ఇన్చార్జి టీబి నియంత్రణ అధికారి డాక్టర్ వంశీకృష్ణ



నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పెబ్బేరు ఆరోగ్య వైద్య సిబ్బందికి టీబీ పైన శిక్షణ ఇస్తున్న జిల్లా ఇన్చార్జి టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ టీబీ స్పూటం కప్పులు , టీబీ నోటిఫికేషన్ కేసులు తక్కువగా ఉన్నందున, మీ యొక్క టార్గెట్ ఎప్పటికప్పుడు కంప్లీట్ చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జోషి , భాసిత్ ఖాన్, హెల్త్ సూపర్ వైజర్ స్టాఫ్, హెల్త్ అసిస్టెంట్ లు, ఏఎన్ఎంలు, టీబీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో మా బలం పెరుగనుంది

- మున్సిపల్ లో లీడర్ అశ్విని కుమార్

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో పది వార్డులలో గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పట్టణంలోని వివిధ వార్డుల్లో భారతీయ జనతా పార్టీ బలం పెరగనుందని ఆత్మకూరు మున్సిపల్ ఫ్లో లీడర్ అశ్విని కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కొందరు ఇతర పార్టీ వాళ్లు కూడా మా పార్టీని బలపరిచినట్లు తెలుస్తుంది, కావున మా బలం పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నీటి సరఫరా పైప్‌లైన్‌కు మరమ్మతులు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ నుండి బస్టాండ్ రోడ్డు నందు పోలీస్ స్టేషన్ ఎదురుగా బస్టాండ్ ముందు గత కొన్ని రోజుల నుంచి మిషన్ భగీరథ ప్రధాన పైపులైను లీకేజీ కావడంతో నీరు వృధాగా వెళ తున్నది . దీనివల్ల రహదారులు నీరు ఏర్పడడం బురద మయం కావడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలగడమే కాకుండా నీరు వృధాగా బస్టాండ్ లోకి వెళతున్నది .ఇట్టి విషయాన్ని నవతెలంగాణ ఈనెల 15న "నీటి వృధా .."అనే శీర్షికతో ప్రచురించింది. ఇట్టి విషయాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ నాగరాజు సోమవారం అట్టి లీకేజీని జెసిబి, మున్సిపల్ సిబ్బందితో మరమత్తులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు , వాహనదారులు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం




నవతెలంగాణ - పెబ్బేరు

సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినాన్ని పెబ్బేరు మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఎన్టీఆర్ సంగం జిల్లా అధ్యక్షులు టీ ఎన్ ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. పెబ్బేరు పురపాలక కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బలపాల సుధాకర్ పెద్దింటి బుచ్చన్న రమేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ - పెబ్బేరు

గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి. పెబ్బేరు మండల కేంద్రంలోని వనపర్తి రోడ్ లో గుర్తుతెలియని వ్యక్తి పీజేపీ కాలువ, డబుల్ బెడ్ రూం ల వద్ద కాలువలో పడి మృతి చెంది ఉన్నాడు. అతని ఆచూకీ తెలిసినవాళ్లు ఎవరైనా గుర్తించినచో తెలుపగలరు. సదరు వ్యక్తి చూడడానికి బిచ్చ గాడుల ఉన్నాడు. ఎవరైనా గుర్తు పడితే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ఎస్ఐ కోరారు.

## ఆర్థికసాయం

ఆత్మకూర్: మండల పరిధిలోని పిన్నించర్ల గ్రామంలో గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి గ్రామంలోని బోయ నాగేష్ పెంకుటిల్లు కూలిపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న రాజకీయ పార్టీ నాయకులు సోమవారం సందర్శించి బోయ నాగేష్ కుటుంబ సభ్యులకు రూ. 10,000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్ గౌడ్, మండ్ల సూరి, భీమ్ రెడ్డి, రామ్ రెడ్డి ,అశోక్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న ఉపాధి పనులు



నవతెలంగాణ - వీపనగండ్ల

ప్రతి గ్రామంలో పని కల్పించాలని లక్ష్యంగా యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాల ఆధ్వర్యంలో ఒత్తిడి మూలంగానే జాతీయ గ్రామీణ ఉపాధి పథకం చట్టాన్ని అప్పట్లో పార్లమెంటులో తీసుకురావడం జరిగింది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు మండల వ్యాప్తంగా ఉన్నాయి మండలంలో 14 గ్రామపంచాయతీ లో 3251 కుటుంబాలకు గాను 3200 మంది కూలీలు ఉపాధి పనులకు వెళ్తున్నారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టారు. అధికారులు ఎప్పటికప్పుడు పని ప్రదేశాన్ని కి వెళ్లి పనుల పురోగతి పరిశీలించడంతోపాటు కూలీలకు వసతులు సమకూరుస్తు, పనులు కూలీల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. రోజు కూలి 150 నుంచి 200 లోపు రావడం జరుగుతుంది అని చెబుతున్నారు.15 రోజులకు ఒకసారి కూలి డబ్బులు కూలీల ఖాతాలో డబ్బులు జమ కావడం జరుగుతుంది. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కూలీలకు లబ్ధి చేకూరుతుంది. ఎండ తీవ్రతను బట్టి ఉదయం ఏడు గంటలకి పనులకు వెళ్లి ఎండ ముద్రకముందే పనులు ముగించుకొని ఇండ్లవద్దకు చేరుకుంటున్నారు. ప్రభుత్వం నిత్యం పనులు కల్పిస్తూ కూలీల ఖాతాలో నేరుగా డబ్బులు జమ చేయడంతో కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### జాబ్ కార్డు కలిగిన అందరికీ పనులు కల్పిస్తున్నాం



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగిన కూలీలందరికీ పనులు కల్పిస్తున్నాం. గ్రామాలలో స్త్రీల మొక్కల పెంపకం పనులు, పాటు కాలువల పనులు, జూరాల కెనాల్ లో పూడికతీత పనులు, చెరువుల్లో, కుంటలలో పూడికతీత పనులు చేపడుతున్నాం. పని ప్రదేశంలో కూలీలకు వసతులు కల్పిస్తున్నాం.

– ఎంపీడీవో శ్రీనివాసరావు

### 200 రోజుల పని దినాలు కల్పించాలి..



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి రూ. 600లు చెల్లించాలి. పని ప్రదేశాల్లో కూలీ లకు త్రాగునీరు, టెంటు, ప్రాథమిక చికిత్స మెడికల్ బాక్స్ వసతులు కల్పించాలి.

– మాజీ సర్పంచ్ ఆర్, మౌలాలీ
సంగి నేనిపల్లి గ్రామం

### ఉన్న ఊరిలోనే పనులు చేయడం సంతోషంగా ఉంది..

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఊరిలోనే ప్రభుత్వం పనులు కల్పించడం సంతోషంగా ఉంది. ఉపాధి హామీ పనితో ఎంతో మేలు జరుగు తుంది. రోజు కూలి రూ.150 నుంచి 200 వరకు వస్తుంది.

– సంధ్య , గోవర్ధనగిరి గ్రామం

## జయ రాములు విగ్రహ ఏర్పాటుకు తీర్మానం చేయాలి : అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు



వనపర్తి : వనపర్తి మున్సిపాలిటీ లో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యుల సమక్షంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్, ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, సీపీఐ కార్యదర్శి రమేష్, టీడీపీ నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్ తదితరులు ఈ నెల 24 మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మూలముల్ల జయరాములు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దానికి సంబం ధించిన తీర్మానాలు చేయాలని మున్సి పల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు వినతి పత్రం అందజేశారు. సానుకూల ంగా స్పందించిన చైర్మన్ వైస్ చైర్మన్ ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉందని, దాని తర్వాత ఎమ్మెల్యేని కలెక్టర్‌ని సంప్రదించి సానుకూలంగా నిర్ణయం తీసుకుం టామని తెలిపారని పేర్కొ న్నారు. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో కౌన్సిల్ మీటింగ్ జరుగుతు న్నప్పుడు ఈ విషయమై అప్పటి చైర్మన్ కౌన్సిల్ సభ్యుల సమక్షంలోనే వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు దానికి స్పందించలేదని , ఇప్పటివరకు స్వర్గీయ జయరాములు విగ్రహం నిర్మాణానికి తీర్మానం చేయకపోగా వారి పేరు మీద ఉన్న పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లాక్కొని, ఆ పేరు తొలగించి ఆఫీసు భవనానికి తీసుకు న్నారని ఇలాంటి చర్యలతో ప్రజ లకు నాయకులు దూరమవుతా రని వెంటనే మూలమల్ల జయరా ములు స్మారకార్థం నిర్మించిన పంచా యతీరాజ్ గెస్ట్ హౌస్ ను పునరుద్ధరించి వనపర్తి ప్రజలకు, ప్రజా సంఘాలకు సౌకర్యం కల్పించా లని కోరారు. స్థానిక ఎమ్మెల్యే తుడీ మేఘారెడ్డిని, కలెక్టర్ , ఎన్నికల కోడ్ తర్వాత సంప్రదించి జయ రాములు స్మారక గెస్ట్ హౌస్ ను పునరుద్ధరించి, వారి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయిస్తామని ఈ సందర్భ ంగా తెలిపారని,అందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవా దాలు తెలిపినట్టు పేర్కొన్నారు.

## ధాన్యం తడవకుండా మిల్లులకు తరలించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం. నగేష్



నవతెలంగాణ - వనపర్తి

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తడచిపోకుండ సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు సోమవారం మధ్యాహ్నం గోపాల్ పేట లోని ఐ.కే.పి, సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. మిగిలిన ధాన్యం పై టార్పలిన్ లు కప్పి ఉంచాలని, ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## బీడీ కూలీ రేట్ల పెంపునకు ఉద్యమించాలి

- 1000 బీడీలకు 200 రూపాయలు సాధించేం దుకు కార్మికులు ఉద్యమం చేయాలి
- ఫిఫ్‌లో ఉన్న తప్పులను యాజమాన్యం సరి చేయాలి
- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కె.సూర్యం



అమరచింత: పెరిగిన ధరల కనుగుణంగా బీడీ కార్మికులకు బీడీ కూలి 1000 బీడీల గాను రూ. 250 లు సాధించే వరకు ఉద్యమం చేయాలని కార్మికులకు ఐ ఎఫ్ టీయూ రాష్ట్ర కార్యదర్శి కె. సూర్యం పిలుపునిచ్చారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ. సామెల్ అధ్యక్షతన జరిగిన బీడీ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కే సూర్యం హాజరై మాట్లాడారు. బీడీ కూలి రేట్లు పెంచాలన్న డిమాండ్ చేస్తూ గత రెండు నెలలుగా డిమాండ్ చేస్తున్న బీడీ యాజమాన్యం నిర్లక్ష్యగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. బీడీ కూలి రేట్లు పెంచాలని బీడి యాజమాన్యం, కార్మిక సంఘాలు సంయుక్తంగా చర్చలు చేసిన యాజమాన్యం మొండి వైఖరితో ఉన్నారని పేర్కొన్నారు. కార్మికుల వేతనాలు పైన ప్రావిడెంట్ ఫండ్ లో ఉన్న తప్పులను యాజమాన్యాలు సరిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. యాజమాన్యం బీడీ రేట్లు పెంచేదాకా కార్మికులందరూ ఐక్యమత్యంతో ఉం డి సాధించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరిగే చర్చల్లో యాజమాన్యం 250 రూపాయలు పెంచుకుంటే కార్మికులందరూ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు జేఎన్ దేవదానం, పి అరుణ్ కుమార్, వెంకటన్న జిల్లా నాయకులు కొండన్న, వెంకటేష్ గౌడ్, కార్మికులు మంజుల, వెంకటేశ్వరమ్మ, దేవమ్మ, రామేశ్వరమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

# రాధాకృష్ణ సేవలు ఎనలేనివి

- దశదినకర్మ సభలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్



నవతెలంగాణ : వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 31వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ సేవలు కాంగ్రెస్ పార్టీకి పట్టణ ప్రజలకు ఎనలేనివని వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ అన్నారు. సోమవారం నిర్వహించిన రాధాకృష్ణ దశ దినకర్మ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.బండారు రాధాకృష్ణ దశ దినకర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్ చందర్తో పాటు వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ మాట్లాడారు. కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ కుటుంబానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం విభూతి నారాయణ నందిమల్ల భువనేశ్వరి లక్ష్మీ రవి యాదవ్ జయసుధ మధు గౌడ్ వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ బాబు పజిల్ ఆదిత్య శాంతన్న సురేష్ కందికోట శ్రీను పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో.. కాంగ్రెస్ నాయకులు



మదనాపురం:మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన ముక్కరి నిహారిక నవీన్ రెడ్డి ల కుమారుడు విరాన్ష్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కొత్తకోట మండల కేంద్రంలోని ఆనంద్ కన్వెన్షన్లో ఘనంగా జరిగాయి. వనపర్తి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ కార్యదర్శి ఖాజా మెనోద్దీన్, మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు, యువకులతో కలిసి జన్మదిన వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాసన్న, నాయకులు మదువర్మ మాసన్న, వెంకటేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్జన తప్పా.. చేసిందేమీలేదు : ఎమ్మెల్యే

నవతెలంగాణ - మదనాపురం

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులకు అక్రమార్జన పైననే అతి ధ్యాస తప్పా రైతాంగ శ్రేయస్సుపై లేదని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మదనాపురం మండలంలో కురుమూర్తి రాయ లిఫ్ట్, నెల్విడి ఎత్తిపోతల లిఫ్ట్,శంకర సముద్రం పైపులను, మోటర్లను పరిశీలించి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. 2014 ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లిఫ్టులే కానీ కేసీఆర్ ప్రభుత్వంలో చేసింది శూన్యమన్నారు. ఎక్కడి పైపులు అక్కడ పగిలి, మోటార్లు కాలిపోతే మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పట్టించుకోకుండా ఉండటం శోచనీయమన్నారు. రైతులు తమ గోడను ఆలతో చెప్పుకుందాం అని వెళ్తే నాయకులు అడ్డుపడి వెళ్లనీ యకుండా చేసేవారని,కనీసం ఎమ్మెల్యే హోదాలో వారికి అండగా నిలబ డకుండా కేవలం నాయకుల భజనలో మునిగి తేలారని ఎద్దేవా చేశారు. లిఫ్టుల మరమ్మతుల పేరుతో పనులు చేయకుండా నోటికి అందిన కాడికి బీఆర్ఎస్ నాయ కులు దండుకున్నారన్నారు. రైతులు అధైర్య పడకుండా ఉండాలని సూచించారు. పైపులు, మోటార్ల మరమ్మతులకు కావలసిన బడ్జెట్ ఎంత అవస రమో అధికారులు రికార్డులు తయారు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న రైతుల విన్నపాలను రాష్ట్ర ముఖ్య మంత్రి,ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తానన్నారు. కార్యక్రమంలో పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ,జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దీన్, నాయకులు మహదేవన్ గౌడ్,వడ్డే రాములు, కురుమన్న, గోపిస్వామి,హనుమాన్ రావ్,ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.





## బీ.ఆర్.ఎస్ నాయకుడికి పరామర్శ



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన మరిది కుంట 9వ వార్డు నాయకుడు, బిఆర్ఎస్ రైతు సంఘం అధ్యక్షులు చీర్ల.శాంతన్న ఇటీవల గుండెనొప్పితో బాధపడుతూ చికిత్స పొందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విశ్రాంతి తీసుకుంటున్న శాంతన్న ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 9వార్డు ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ గౌడ్ ఇటీవల గుండెనొప్పితో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, దెవర్ల.నరసింహ, మాధవ్ రెడ్డి , జాత్యనాయక్ మర్రికుంట.శ్రీను, గోవర్దన్ సాగర్. శంకర్ నాయక్,బాలకృష్ణ నరేష్,చిట్యాల రాము ప్రేమ్ చిన్నారెడ్డి రాజు నాయక్ బాబు నాయక్,చందు నాయక్ తదితరులు ఉన్నారు.

## వెంకటేశుని దర్శించుకున్న నాయకులు



మదనాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని మదనా పురం మండలంలోని అజ్జకోలు గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం నాడు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తోకల రవి, మహేందర్ నాయుడు కుటుంబాల సమేతంగా స్వామి దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం తిరుమలలో ఆయా ప్రదేశాలలో పలు ఆలయాలను సందర్శించినట్లు వారు వెల్లడించారు.

## పిడుగుపాటుకు నాలుగు గొర్రె మృతి



**నవతెలంగాణ పెద్దకొత్తపల్లి**

సోమవారం సాయంత్రం ఉరుముల మెరుపులతో కురిసిన అకాల వర్షానికి పిడుగుపాటుకు నాలుగు గొర్రెలు మృతి చెందిన సంఘటన పెద్దపల్లి మండలం లోని చంద్రకల్ గ్రామంలో చోటుచేసుకున్నది. బాధితుడు వెంకటయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్ కర్నూల్ మండలం బొందలపల్లి గ్రామానికి చెందిన దండు వెంకటయ్య గొర్రెలను చంద్రకల్ గ్రామంలోని జూగుండ్లకు సమీపంలో గొర్రెలను మేపుతుండగా పిడుగుపాటుకు గురై నాలుగు మృతి చెందాయన్నారు. వాటి విలువ సుమారు 80,000 వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వపరంగా తనను ఆదుకోవాలని గొర్రెల కాపరి వెంకటయ్య కోరారు.

## సుందరయ్య ఆశయాలను కొనసాగిద్దాం

**నవతెలంగాణ- వంగూరు**



అలుపెరుగని పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిద్దామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కర్షకా కార్మిక రైతుల కోసం పోరాటం చేసిన మహానుభావుడు అని అన్నారు. ఎంతో ఉన్నత కుటుంబాలు పుట్టినా కూడా పేద ప్రజల కోసం నడుంబించినటువంటి ప్రజల యొక్క మనిషి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. ఇలాంటి మహోన్నతమైన వ్యక్తులు ఉండడంతోనే పేద ప్రజలు తింటున్నారని అన్నారు. పోరాట సాహిత్యంలో ముందుండి నడిపించిన మహాగన్యుడని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## 200 మందికి కంటి పరీక్షలు

**నవ తెలంగాణ- వంగూరు**

వంగూరు మండలంలోని దిండి చింతపల్లి గ్రామంలో అదే గ్రామానికి చెందిన ఇందుర్తి కుటుంబం వారి ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ కంటి ఆస్పత్రి చెన్నై చే ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మ భూషణ్ అవార్డు గ్రహీత శాంతా బయోటెక్ చైర్మన్ వరప్రసాద్ రెడ్డి , ఆర్అండ్‌బిఈయస్‌సి, గణపతి రెడ్డి పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితంలో కండ్లు చాలా ముఖ్యమని కండ్లు లేని జీవితం శూన్యమని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇక్కడే వారం రోజులపాటు ఉచిత వైద్య శిబిరం ఉంటుందన్నారు. రోజుకు 200 మంది వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అత్యాధునిక పద్ధతిలో ఇక్కడే కంటి ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని కావున వంగూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వచ్చిన వారికి ఇక్కడే భోజనం వసతి కూడా కలదు ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి ,మాజీ సర్పంచ్ బత్తిని సరిత ,ఎంపీటీసీ సాయిలు, బత్తిని రాజేందర్ రెడ్డి, డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నవతెలంగాణ- కల్వకుర్తి**



కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని 5 విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 6 గంటల నుంచి 9 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కల్వకుర్తి ఏడిఈ చంద్రశేఖర్, ఏఈ శ్రీనివాస్ తెలిపారు. కల్వకుర్తి ఓల్డ్ సబ్ స్టేషన్ పరిధిలో రెండు ఫీడర్ల లో విద్యుత్తు సరఫరా నిలిచిపోతుం దన్నారు. అదే విధంగా రాచూరు, తర్నికల్, పోల్కంపల్లి, బొల్లంపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. విద్యుత్తు లైన్ల లో మరమ్మత్తుల కారణంగా సరఫరా నిలిపి వేస్తున్నామని, ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సంస్థ సిబ్బందికి సహకరించాలని కోరారు. కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్, శివాజీ చౌక్, ప్రభుత్వ ఆసుపత్రి, మహబూబ్ నగర్ చౌరస్తా, మార్చాల రూట్లలో సరఫరా నిలిచిపోతుందని తెలిపారు.

## అమ్రాబాద్ రిజర్వ్‌ఫారెస్ట్‌లో శాఖాహార జంతువుల సర్వే

**నవతెలంగాణ- అచ్చంపేట**

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కొన్ని వేల జాతల జంతువులకు, ముఖ్యమైన ఎన్నో ఔషధ గుణాలు ఉన్న మొక్కలకు నిలయం నల్లమల్ల. గొప్ప జీవవైవిద్యానికి నల్లమల్ల ప్రాంతం పేరుగాంచింది.లో నేటి నుంచి శాకాహార జంతువుల సర్వే చేయడం జరుగుతుందని మన్ననూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఈశ్వర్ తెలిపారు. నేటి నుంచి 3 రోజుల అటవీ ప్రాంతంలో పర్యటించి సర్వే చేయనున్నారు.అమ్రాబాద్ ఫారెస్ట్ డివిజన్‌లో 30, పెద్దపులులు, అమ్రాబాద్ అభయారణ్యానికి 160 చిరుత పులులు పుచ్చిపోతున్నట్లు అధికారులు వెల్లడించారు. మాంసార జంతువులకు శాఖాహార జంతువులు సరిపోను శాఖాహార జీవులను అటవీ ప్రాంతంలో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డివిజన్ పరిధిలోని మన్ననూర్, అమ్రాబాద్, మద్దిమడుగు, దోమలపెంట రేంజ్‌లలో నేషనల్ టైగర్ కన్జర్వేషన్ ఆఫ్ అథారిటీ న్యూఢిల్లీ వారి ఆదేశానుసారం ఈ సర్వే చేస్తున్నారు.మొబైల్ డేటా ఫోటో షఉటింగ్ ద్వారా శాకాహార జంతువులైన సాంబార్, జింక, చుక్కల దుప్పులు, అడవి పందులు తదితర వాటిని ఏ ప్రదేశంలో అధికంగా ఉన్నాయి వాటికి కావలసిన ఎలాంటి వనరులు కావాలో అంచనా వేసేందుకు ఈ సర్వే నిర్వహించిన అనంతరం ఉన్నతాధికారులకు నివేదికలు పంపించినట్లు తెలిపారు అవసరమైన ప్రాంతాలలో నీటి వనరులు, గ్రాస్ ల్యాండ్స్ మరింత అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సర్వే కోసం 60 మంది బీట్ అధాకారులు, 30 మంది శిక్షణ అధికారులు, 13 మంది మంది నేచర్ గైడ్స్‌తో పాటు వాచర్లు, డ్రైవర్లందరికి ఇంతకుముందే శిక్షణ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శిక్షణలో పొందిన అంశాల ప్రకారం మూడు రోజుల పాటు తెల్లవారుజామున ఉదయం 5 గంటలకు ముందుగా ప్రణాళికలో పొందుపరిచిన గుర్తించిన ప్రదేశాలకు వెళ్లి సర్వే నిర్వహిస్తామని తెలిపారు. వన్యప్రాణి సంరక్షణ కోసం అనేక నూతన విధానాలు ప్రణాళికలు రూపొందించి పులులు చిరుతపుల్ల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నట్లు, పూర్తి వివరాలను సర్వే అనంతరం సమాచారాన్ని వెల్లడిస్తామని జిల్లా ఫారెస్ట్ అధికారి రోహిత్ గోపిడి నవ తెలంగాణతో తెలిపారు.

## 22న జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**నవతెలంగాణ- తెలకపల్లి**

ఈనెల 22న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం నందు సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా సదస్సుకు సీనియర్ మెట్లు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల నుంచి సీనియర్ మెట్లు పాల్గొని జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా నాయకులు నందిపేట భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో సీనియర్ మెట్లు గా దినసరి వేతనం జీవనం కొనసాగిస్తున్నారన్నారు. సంవత్సరంలో 100 రోజుల పని దినాలు ముగిసిన తర్వాత విధులు కొనసాగిస్తూ వారి కుటుంబ భారమై జీవిస్తున్నారన్నారు. అదేవిధంగా కేంద్రంలో బీజేపీ అధికారులకు వచ్చిన తర్వాత నీరుగారుసు అరకొర నిధులు కేటాయిస్తూ ఆన్లైన్ విధానాన్ని ప్రవేశపెట్టి ఫీల్డ్ అసిస్టెంట్ లేని చోట వారిని మనోవేదన గురి చేస్తుందని అన్నారు. అందుకని ఈ సదస్సులో సీనియర్ మెట్ల సమస్యలు పరిష్కరిస్తూ వారిని ఫీల్డ్ అసిస్టెంట్ గా గుర్తించాలని ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు .జిల్లా వ్యాప్తంగా ఉన్న సీనియర్ మెట్లు అధిక మొత్తంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

## "ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి"

**నవ తెలంగాణ- కందనూలు**



మే 13 న జరిగిన పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీ ఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ కలెక్టర్ కి విజ్ఞప్తి చేసింది. ఆ మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.శ్రీధర్ శర్మ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, జిల్లా కార్యదర్శులు పి.మహేశ్ బాబు కె.శంకర్ ఎం.శ్రీనివాస్ లు కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ కి మెమోరాండం సమర్పిస్తూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారులకు అన్ని స్థాయిలలోని పోలింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా పోలింగ్ ఆఫీసర్లుగా ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు, అటెండెన్స్ సర్టిఫికేట్ ఇవ్వలేదన్నారు. వాటిని తప్పకుండా పాఠశాల రికార్డులలో నమోదు చేయాలన్నారు. విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ఏవో చంద్రశేఖర్ అన్ని నియోజక వర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లకు ఆ మేరకు సూచనలు చేయగా వారికి ధన్యవాదాలు తెలిపారు.

# బిఎల్‌ఓలకు ఎన్నికల పారితోషకాన్ని చెల్లించాలి

**- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు**

**నవతెలంగాణ-తెలకపల్లి**

జీవో నెంబర్ 361 ప్రకారం బిఎల్ఓ లకు ఎన్నికల పారితోషకాన్ని ఇవ్వాలని నాగర్ కర్నూల్ జిల్లా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని అంగన్వాడీ ఉపాధ్యాయులు( బిఎల్‌వోలు) మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని ఆర్ఐ రామస్వామికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 2008 నుండి బిఎల్వోలుగా విధులు నిర్వహిస్తున్న ఈ అదనపు పనికి ప్రభుత్వము నెలకు 250 రూపాయలు ఇస్తామని జీవో జారీ చేసిందని అప్పటినుండి ఇప్పటివరకు సంవత్సరానికి 2000 లేదా 3000 ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని గత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించినప్పుడు పది రోజులు అంగన్వాడీ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తూ సాయంత్రం లేదా ఉదయము ఇంటింటికి తిరిగి పోలింగ్ చిట్టీలు పంపిణీ చేసి పోలింగ్ తేదీ రోజు ఉదయం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు విధులు నిర్వహిస్తే కేవలం 250 రూపాయలు ఇచ్చారని ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో పాటు ఓపిఓలకు పిఓలకు ఏపీవోలకు బిఎల్ఓ లకు ఇంత ఇవ్వాలని 361 జీవో జారీ చేశారని అందులో బిఎల్ఓ లకు ఉన్న పారితోషకం 600 రూపాయలు ఉండగా మన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నటువంటి గద్వాల, వనపర్తి, మహబూబ్ నగర్ జిల్లాలలో విధులు నిర్వహించిన బిఎల్ఓ అదే రోజు సాయంత్రమే 600 రూపాయలు నగదు చెల్లించారని నాగర్ కర్నూలు జిల్లాకు వచ్చేటప్పటికి 300 రూపాయలు మాత్రమే అకౌంట్లో వేశారన్నారు. అన్ని జిల్లాల్లో చెల్లించిన మాదిరిగా చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి చంద్రకళ, మండల నాయకురాలు సుకన్య, అక్కురీ, రేవతి, మంజుల, వి సుజాత, కే మంజుల, రామచంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్లకు రెమినైజేషన్ రూ.600 చెల్లించాలి : సీఐటీయూ

**నవతెలంగాణ కందనూలు**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నాలుగో దశ పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు రేమనైజేషన్ డబ్బులు 600 రూపాయలు చెల్లించాలని నాగర్ కర్నూల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిపొదిల రామయ్య మాట్లా డుతూ నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అదేవిధంగా మే 13వ తేదీన జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు బీఎల్ ఓ డ్యూటీలు చేసి ప్రజలకు ఓటర్ స్లిప్పులు పంచి పోలింగ్ బూతుల దగ్గర ప్రజలకు సూచనలు చేస్తూ వారికి అనునిత్యం అందుబాటులో ఉన్న బిఎల్ వో లకు డబ్బులు చెల్లించడంలో తేడాలు చూపిస్తున్నారన్నారు. దీని మూలంగా వారు చాలా నిరుత్సాహానికి ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎన్నికల సందర్భంగా ప్రజలను చైతన్యవంతులు చేస్తూ వారికి ఓటు హక్కు కల్పించే విధంగా చైతన్య పరుస్తూ ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చడం నుంచి అధికారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న అంగన్వాడి టీచర్ల పట్ల అధికారులు మాత్రం తేడాలు చూపిస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహబూబ్ నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ ,నారాయణపేట్ తదితర జిల్లాల్లో అంగన్వాడి టీచర్లు ఎన్నికల విధులు నిర్వహించిన సందర్భంగా బీఎల్ వో లకు రేమనైజేషన్ రూ.600 చెల్లించగా మరి నాగర్ కర్నూల్ జిల్లాలో మాత్రం అంగన్వాడీ టీచర్లకు 300 రూపాయలు చెల్లించడం ఏంటని అందరూ బిఎల్ఓ డ్యూటీలు చేసిన వారే కదా మరి నాగర్ కర్నూల్ జిల్లాలో డ్యూటీలు చేసిన బిఎల్ఓ లకు తక్కువ స్థాయిలో రెమినైజేషన్ ఎందుకు ఇచ్చారని ఆయన అన్నారు. ఎమ్మార్వోలని అడిగితే మాకేమి సంబంధం లేదని కుంటి సాకులు చెబుతూ జిల్లా కలెక్టర్ ను అడగమని అధికారులు దాటవేసే ధోరణి అవలంబిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల విధులలో పాల్గొన్న బీఎల్ఓ లకు వెంటనే 600 రూపాయలు రేమనైజేషన్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే సమస్య పరిష్కారం కోసం ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జయమ్మ అంజనమ్మ ఉమా పద్మజ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు రోజుకు కూలీ రూ 600 ఇవ్వాలి: వ్యకాస

**నవతెలంగాణ -అచ్చంపేట**



ఉపాధి హామీ కూలీలకు రోజుకు కూలీ రూ 600. రూపాయలు ఇవ్వాలని,పని ప్రదేశాలలో మంచినీరు, టెంట్లు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని నడింపల్లి, చెంచు పలుకు తండా , లక్ష్మాపూర్ గ్రామాల్లో కూలీ లను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కార్యదర్శి నరసింహ మాట్లాడారు. సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా పే స్లిప్పులు ప్రతివారం ఇవ్వాలన్నారు. నడింపల్లి గ్రామంలో కూలీలు పనిచేసిన వాళ్లకు మాస్టర్ వేస్త లేరని , పని చేయని వాళ్లకు మాస్టర్లు వేస్తున్నారని కొందరు కూలీలు తెలిపినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ నుండి కూలీలకు మంచినీటి సరఫరా చేయాలని నిబంధనలు ఉన్న ఏ గ్రామంలో కూడా అమలు కావడం లేదన్నారు. కూలీలకు సంవత్సరానికి కాంగ్రెస్ ప్రభుత్వం 12 వేల రూపాయలు ఇస్తామని అన్నారు కానీ ఇంతవరకు అమలు జలగలేదన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల పరి పాలనలో ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని చాలా రకాలుగా ప్రయత్నాలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం దుర్మార్గమైన చర్యలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంగా ఖండిస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న12 నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.కూలీలకు క్యూబిక్ మీటర్ల కొలతలు లేకుండా రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఉపాధిహామీలో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27వ తారీఖున నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడిని నిర్వహిస్తున్నామని కూలీలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చింతల కృష్ణయ్య, సీఐటీయూ నాయకులు ఎస్ మల్లేష్ , దాసరి సత్యనారాయణ, లింగమయ్య, తిరుపతయ్య ,మహిళా కూలీలు చంద్రకళ, సైదమ్మ , బిరుదు, లక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి :ఎంపీపీ

**నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి**



గ్రామాలలోనిసమస్యలుపరిష్కరించేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని వెన్నచేర్ల గ్రామంలో సోమవారం వెన్న చర్ల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథిగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొన్నారు. గ్రామంలోని మంచినీటి, వీధిలైట్లు, అండర గ్రౌండ్ డ్రైనేజీల, మరియు రైతుల సమస్యలు, ఉపాధి కూలీల తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల సమస్యలను గాలికి వదిలేసిందని, అందుకే గ్రామాలు అభివృద్ధి దిశలో ముందుకు సాగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించేదుకు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామాలలోని సమస్యలు ప్రతి ఒక్కటి తీర్చేందుకు తన వంతు కృషిని చేస్తానని ఆయన అన్నారు. గ్రామానికి 100 డబల్ బెడ్ రూములు వస్తాయని వాటిని ప్రజా సమక్షంలో అందరి సహకారంతో అర్హులైన వారికి ఇచ్చేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరు సహకరించాలని అలాగే గ్రామాభివృద్ధికి గ్రామ పెద్దలు, యువకులు అందరూ సహకరించాలని ఆయన కోరారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని వాటికి గ్రామ సమక్షంలోనే అర్హు లైన వారిని ఎన్నుకోవడం జరుగుతుందని, గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం జరుగుతున్న తీరుతనలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎంతమంది జాతీయ ఉపాధి హామీ కార్డు లేనివారు ఉన్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లేనివారికి వెంటనే ఇచ్చేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. అలాగే మండలంలోని గ్రామాల ప్రజలు సామ రస్యంతో గ్రామాల అభివృద్ధి కోసం వారి సమస్యలను తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ సమా వేశంలో పెద్దకొత్తపల్లి తహసీల్దార్ ఎండీ.యుసాఫ్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ రమేష్ నాయక్, ఎంపీడీఓ నాగేంద్రం, ఎంపీవో లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసీ డి.రవికుమార్, బీరం భాస్కర్ రెడ్డి, మాజీ డిప్యూటీ సర్పంచ్ జి. పర్వతాలు,వార్డ్ మెంబెర్ తిరుపతయ్య, గ్రామ సెక్రటరీ జి. నాగేషయ్య, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు,పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విజయం ఖాయం..



**నవ తెలంగాణ- వెల్దండ**

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విజయం ఖాయంమని మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి, డైరెక్టర్ శేఖర్ అన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..పార్లమెంట్ వాసిగా , చదువుకున్న వ్యక్తిగా ప్రజలకు సుపరిచితుడైన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గెలిస్తే పెద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ పార్టీకి అధికార పార్టీ కంటే ఎక్కువ సీట్లు ఖాయమని వారు పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కృషిచేసిన బీఆర్ఎస్ కార్యకర్తలందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల నాయకులు మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, భీమయ్య, నరసింహ, సోమయ్య శ్రీనివాస్, రవి, జంగయ్య , రామచంద్ర గౌడ్, ఎంజ్య నాయక్ పాల్గొన్నారు.

## బొబ్బిటి వెంకటకృష్ణారెడ్డికి ఘన సన్మానం

**నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్**

సోమవారం కొల్లాపూర్ మండల పరిధిలో గల సోమశిల గ్రామం లోని ప్రజలు నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొంటున్న విషయాన్ని బొబ్బిటి వెంకట కృష్ణారెడ్డి దృష్టికి తీసుకురాగా వెంకటకృష్ణారెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి ఈ సమస్యను తీర్చారు. సోమశిల గ్రామ పరిధిలో వారు కొనుగోలు చేసిన వారి సొంత స్థలంలో వారు సొంత ఖర్చులతో వేసిన బోరు నుంచి నీటి సరఫరా చేసి గ్రామ ప్రజల నీటి ఎద్దడి సమస్య తీర్చడానికి తమ వంతు సహకారాన్ని అందించారు. సోమవారం వారిని సాదరంగా గ్రామపంచాయతీ తరపున సన్మానించారు.

## పంట తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలి

**నవ తెలంగాణ- వెల్దండ**

రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ ద్వారా అందించే పంట తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జతీయ ఉపాధి హామీ పథకం అమలుపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో సభ్యులై ఉండి కుటుంబానికి 5 ఎకరాల లోపు భూమి కలిగి, నీటి సౌకర్యం కలిగిన రైతులకు పండ్ల తోటల పెంపకం కొరకై దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ సంవత్సరం హరితహారం కార్యక్రమం కొరకై 1లక్ష 62000 వేల మొక్కలు నాటుటకై అంచనాలు తయారు చేయలను ఈ జీ ఎస్ సిబ్బంది ని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీఓ ఈశ్వర్ జి, ఈసీ దేవేందర్ , టెక్నికల్ అసిస్టెంట్లు రాజ్ కుమార్ లక్ష్మీదేవి , శివలీల సత్యనారాయణ , లింగస్వామి , ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రజావాణికి నాలుగు ఫిర్యాదులు



**నవతెలంగాణ- నాగర్ కర్నూల్ రూరల్**

స్థానిక జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి నలుగురు (4) ఫిర్యాదుదారులు వచ్చి తమ ఫిర్యాదులను అందజేశారు.తగు న్యాయం గురించి-01,భూమి పంచాయతీ గూర్చి 03 ఫిర్యాదు దారులతో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ స్వయంగా మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## ప్రభుత్వ బాలురజూనియర్ కళాశాలకు ఎస్. అనసూయకు అదనపు ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరణ



**నవ తెలంగాణ- కందనూలు**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు ఎఫ్.ఎ.సి ప్రిన్సిపాల్‌గాఎస్..అనసూయ నేడు అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఎస్.అనసూయ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నాగర్ కర్నూల్ లో రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు రెగ్యూలర్ ప్రిన్సిపాల్ అయినటువంటి జి. మాధవి విదేశీ పర్యటనకు వెళ్లినందున జూలై 10వ తారీకు 2024 వరకు ఎస్.అనసూయకు అదనపు బాధ్యతలు ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆర్జెడి మల్టీజోన్ 2 వారి ఆదేశములతో నేడు అదనపు పదవి బాధ్యతలు స్వీకరించారు.కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు భగవేని నర్సింహులు అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు డి .సైదులు జిల్లా ఇంటర్ విద్య కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం.ఏ నిరంజన్, కళాశాల సీనియర్ అసిస్టెంట్ జూలురి ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, సబార్డినేట్ బాలేశ్వరమ్మ పాల్గొని నూతనంగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎస్.అనసూయని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి చెక్కు అందజేత

**నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్**



కల్వకుర్తి పట్టణానికి చెందిన నేరటి చిరంజీవి అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎం సహాయనిధి ద్వారా రెండు లక్షల 50వేల ఎల్ఓసి చెక్కు మంజూరు చేయించారు. ఈ మేరకు సోమవారం మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు షానవాజ్ ఖాన్ తదితరులు బాధిత కుటుంబానికి ఎల్ఓసి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నేరటి చిన్న రామ్ పర్వతాలు, దామోదర్ రెడ్డి, ఆంజనేయులు, కేశవులు, శివకృష్ణ, దున్న సురేష్, పరుష రాములు తదితరులున్నారు.

## వెల్దండలో తల్లితండ్రుల పాద పూజ..

**నవ తెలంగాణ- వెల్దండ**

వెల్దండ పట్టణ కేంద్రంలోనీ కేజీబీవి పాఠశాలలలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో శృతిలయ కల్చరర్ అకాడమి,వందేమాతరం ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వేసవి సంగీత నృత్య శిక్షణ ముగింపు కార్యక్రమంలో నిర్వహించిన తల్లి తండ్రుల పాద పూజ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్, రమేష్ నాయక్, మల్లేష్, రఘు, రవి, లక్ష్మణ్, యూసుఫ్ బాబా, శేఖర్, భాస్కర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేయాలి : గోకారం వాసులు

**నవ తెలంగాణ వెల్దండ**

ఉమ్మడి వెల్దండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ నాయకులు హైదరాబాదులోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇంటికి వెళ్లి గ్రామ అభివృద్ధికి సహకరించాలని సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు.గ్రామం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకటయ్య యాదవ్, శ్రీను,చారి తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకు విరిగిన చెట్లు

**నవతెలంగాణ - తిమ్మాజీపేట**



మండల కేంద్రం నుంచి జడ్చర్లకు వెళ్లే ప్రధాన రహదారిలో పెను ప్రమాదం తప్పింది. సోమవారం సాయంత్రం గాలి వానకు భారీ వృక్షాలు నేలకొరిగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. ఆ సమయంలో ఇరువైపుల నుంచి వచ్చే వాహనాలు దూరంలో ఉండడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై నరేందర్ రెడ్డి తన సిబ్బంది కలసి జెసిబి తో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చేశారు.దీంతో పోలీస్ సిబ్బందికి వాహనాదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ చాలీసా పూజలు

**నవ తెలంగాణ - వంగూరు**

వంగూరు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఘనంగా హనుమాన్ చాలీసా పూజలు ఆలయ చైర్మన్ కూన చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ హనుమన్ దేవాలయం పునర్నిర్మాణం చేసి 10 సంవత్సరాలు అయితున్న సందర్భంగా సోమవారం అంగరంగ వైభవంగా పచ్చని మామిడి తోరణాలతో విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసి యజ్ఞం నిర్వహించి దంపతులు కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి వెంకట్రెడ్డి శేఖర్ రెడ్డి ,వెంకటేశ్వర్లు పర్వత్ రెడ్డి ,కాశన్న గౌడ్, కూన సతీష్, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష



నారాయణపేటటౌన్ : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ సీఎం ఆఫీస్ నుంచి వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు అప్లోడ్ చేయాలని, 300 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. వచ్చిన అప్లికేషన్లను అభ్యర్థు లకు పర్సనల్గా సమస్య పరిష్కారం అయ్యింది.. కానిది మెసేజ్ ద్వారా తెలపాలన్నారు. దరఖాస్తులు క్లియర్ చేయాలన్నారు. ఆర్టీఐ ఆక్ట్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని క్లియర్ చేయాలన్నారు. ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరుకావాలని ఆదేశించారు.

## సైబర్ క్రైమ్ బాధితులకు లోక్ అదాలత్

- డీఎస్పీ గిరికుమార్



నవతెలంగాణ - నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు సైబర్ క్రైమ్ సబ్ డివిజన్ కు సంబంధించిన సైబర్ క్రైమ్ బాధితులతో డీ ఫోర్ సీ నాగర్ కర్నూల్ డీఎస్పీ గిరి కుమార్ కల్కోట మాట్లాడారు. సైబర్ క్రైమ్ ద్వారా ఫ్రీజైనా డబ్బులను లోక్ అదాలత్ నిర్వహించి బాధితులకు ఆ డబ్బులను రీఫండ్ చేస్తామని హామీ ఇచ్చారు. డీఎస్పీ గిరి కుమార్ ఇచ్చిన హామీతో సైబర్ క్రైమ్ బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీ ఫోర్ సీ సైబర్ క్రైమ్ డీఎస్పీ కల్కోట, నాగర్ కర్నూల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే గోవర్ధన్, డీ ఫోర్ సీ రవికుమార్, వివిధ పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌ను.. టీజీగా మార్చాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేటటౌన్

టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ వివిధ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు ఏజెన్సీ పేర్లలో టీఎస్ బదులు టీజీ గా మార్చాలని కలెక్టర్ సూచించారు. జీఓలు, నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్ లలో టీజీ గా ఉండా లని, ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ఆటనామస్ విభాగాలన్నీ దీనిని అధికారులు పాటించాలని ఆదేశించారు. తెలంగాణ ఇప్పటివరకు వాహనాల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే పరిమి తమైన టీజీ నిబంధన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అధి కారిక వ్యవహారాల కు వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, తక్షణమే ఇది అమల్లోకి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాల మేరకు.. ఇకపైన టీఎస్ అబ్రివేషన్ స్థానంలో అధికారికంగా టీజీ మార్చుకునేల మే 30వ తేదీన డెడ్ లైన్‌గా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికి ఇది వర్తిస్తుందన్నారు. వెబ్‌సైట్ల తో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు, రిపోర్టుల్లో ఇకపైన టీజీ పదాన్నే (అబ్రివేషన్) వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం టీజీ అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించ డంతో ఈ మార్పును అన్ని విభాగాలూ అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్టమెంట్ల కార్యదర్శులు, హెచ్‌ఓడీ లు పర్యవేక్షించాలని సీఎస్ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారని తెలిపారు. టీజీ అనే అబ్రివేషన్‌ను ఇకపైన అధికారికంగా వినియోగించాలని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి కలిగిన (అటానమస్) సంస్థలు ఈ మార్పును కార్యాచరణలో పెట్టాలని అధికా రులు వాడే లెటర్ హెడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్ లు, నేమ్ బోర్డులు, వెబ్‌సైట్‌లు, ఇతర అన్ని రకాల వినియోగంలో ఈ మార్పును చేపట్టాలని స్పష్టం చేశారన్నారు. దీంతో ఇప్పటివరకూ టీఎస్పీఎస్సీ (తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్), టీఎస్ఆర్టీసీ (తెలంగాణ స్టేట్ ఆర్‌టీసీ) తదితర పేర్లతో కొనసాగుతున్న సంస్థలు ఇకపైన టీజీపీఎస్సీ, టీజీ ఆర్టీసీ అని మార్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ వివిధ శాఖలు, విభాగాల మధ్య జరిగే అంతర్గత కరస్పాండెన్స్ (ప్రత్యుత్తరాలు)తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారంలోనూ టీజీ అనే అబ్రివేషన్‌నే వినియోగించాలని స్పష్టం చేశారు.అన్ని శాఖలు, విభాగాలు ఈ మార్పులు చేపట్టిన అంశంపై ఆయా శాఖల కార్యదర్శులు ఈ నెల 30 వ తేదీ లోగా సాధారణ పరిపాలన శాఖ జాయింట్ సెక్రటరీ (కోఆర్డినేషన్)కు రాతపూర్వకంగా (యాక్షన్ టేకెన్ రిపోర్టు) తెలియజేయాలని సీఎస్ తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారని, ఈ సందర్భంగా అన్ని కార్యాలయాల్లో టీఎస్‌కు బదులు టీజీ గా మార్చి 26వ తేదీ లోగా నివేదికలు సమర్పించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

## ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి

- డీఎస్పీ ఎన్.లింగయ్య



నవ తెలంగాణ - నారాయణపేటటౌన్

ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని డీఎస్పీ ఎన్.లింగయ్య సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 4 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. సంబంధిత పోలీసు అధికారులకు డీఎస్పీ ఫోన్‌లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఫ్యామిలీ గొడవలకు సంబంధించిన బాధితులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. భూములకు సంబంధించిన ఎలాంటి ఫిర్యాదులున్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు ముందస్తుగా బాధితుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించినచో చాలావరకు జరగబోయే నేరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని రు. బాధితులకు అండగా ఉండి న్యాయ సహాయం అందించడానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలన్నారు, నేరాలను అరికట్టడానికి నిరంతరం గస్తీ, పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు, రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండి నేరాలను నియంత్రించాలని సూచించారు, ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో పనితీరు ను మెరుగుపరుచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సైలు క్రమంతప్పకుండా విధుల్లో ఉన్న అధికారులతో ముఖాముఖి సంభాషిస్తూ పరిస్థితులను తెలుసుకుని చర్యలు తీసుకోవాలన్నారు, బాధితుల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు, బాధితుల ఫిర్యాదు మేరకు చేపడుతున్నా దర్యాప్తు పూర్వాపరాలను బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు కంప్లైంట్ చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1930 అని అన్నారు.

## అత్యవసర సమయంలో .. డయల్ 100కి సమాచారమివ్వాలి

- హెడ్ కానిస్టేబుల్ బాల్‌రాజు



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రజలు అత్యవసర సమయంలో డయల్ వందకు సమాచారం ఇవ్వాలని హెడ్ కానిస్టేబుల్ బాలరాజ్ అన్నారు మండల పరిధిలోని మల్లె పల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలోలి గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు, నకిలీ విత్తాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాల పై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బాలరాజ్ మాట్లాడుతూ..ప్రజలు అపద, అత్యవసర సమయలలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలి అని వెంటనే పోలీసులు బాధితుల దగ్గర చేరుకొని తగిన సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు రైతులు తక్కువ ధరకు విత్తనాలు వస్తున్నాయి అని నకిలీ విత్తనాలు కొని మోసపోరాధని వ్యవసాయ అధికారులు సూచించిన మేలురకమైన బ్రాండెడ్ విత్తనాలు కొనాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరికైనా వారి పై అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయల్100 చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, కళాబృందం సభ్యులు సురేందర్, శేఖర్, లింగన్న, కళ్యాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## వివాహ వేడుకలో.. ఎమ్మెల్యే

నవ తెలంగాణ - ఊట్కూర్



మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో మహమ్మద్ సోయల్ వివాహ వేడుకలో మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి ఖాదర్ బషీర్ సాబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ మహమ్మద్ హుస్సేన్ బందే నమాజ్ ఎస్ ఎం షకీల్ జై చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు నేస్తం

నవతెలంగాణ - మాగనూర్

మాగనూర్ రైతు వేదికలో మంగళవారం ఉదయం 9:00 గంటల నుంచి 10:30 గంటల వరకు రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వస్తున్నట్లు మాగనూరు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు , ఆదర్శ రైతులచే వరిలో వివిధ నూతనంగా విడదులైన రక రకాల సాగు - దిగుబడుల పై అవగాహన, శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాగనూరు మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్
- పేరపల్లలో న్యాయ విజ్ఞాన సదస్సు





నవ తెలంగాణ - నారాయణపేటటౌన్

చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ అన్నారు. సోమవారం జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో నారాయణపేట మండలంలోని పేరపల్ల గ్రామంలో అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయసేవలు వారి హక్కులు అసంఘటిత కార్మికుల ప్రధాన లక్షణాలు, ప్రాముఖ్యత, సమానత్వపు హక్కు, స్వాతంత్ర్యపు హక్కు, దోపిడీని నివారించే హక్కు, మతస్వాతంత్రపు హక్కు, సాంస్కృతిక, విద్యాహక్కులు, రాజ్యాంగ పరిహారపు హక్కు, ఆస్తి హక్కు - ప్రాథమిక హక్కు, ఈ హక్కులు చాలా ప్రధానమైనవని చెప్పారు. విమర్శాత్మక విశ్లేషణ, కార్మికులకు సామాజిక భద్రతా ప్రయోజనాలు లేకపోవడం, గ్రామీణ పేదరిక నిర్మూలన, పని ప్రదేశంలో భద్రత, ఆరోగ్యం పర్యావరణం, చట్టాలు, నియమాలు, పథకాలు - అసంఘటిత రంగం, భారతీయ ఆర్థిక వ్యవస్థలో అత్యధిక సంఖ్యలో అనధికారిక లేదా అసంఘటిత శ్రామిక ఉద్యోగాల ఉనికిని కలిగి ఉంటుందని, రాజ్యాంగం అందరికి సమాన అవకాశాలు కల్పించిందని తెలిపారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కే. లక్ష్మిపతిగౌడ్, నాగేశ్వరి మాట్లాడుతూ ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. రైతుల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతు నష్టపోయిన నష్టపరిహారాన్ని పొందే హక్కు రైతుకు ఎంతైనా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వాలు రైతులకై ప్రత్యేకించి చట్టాలను ఏర్పాటు చేసిందన్నారు. సైబైర్ నేరాలు, హెల్ప్ లైన్, టోల్ ఫ్రీ నంబర్స్ తదితర అంశాలపై , వివరించారు. గవర్నమెంట్ నుంచి గుర్తింపు కార్డులు, రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, హెల్త్ కార్డ్స్ గురించి తెలియచేశారు. లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, ఉచిత న్యాయవాదిని ఎలా పొందాలి అని వివరించారు. రైతులు మందులు కొనుగోలు చేసేటపుడు లైసెన్స్ ఉన్నా షాపులలో మాత్రమే కొనుగోలు చేయాలని, భూ సార పరీక్ష పంటలకు రక్ష, ధ్రుకరించిన విత్తనాలకు ధృడమైన పంట, రైతు బంధు, రైతు బీమా రైతు కుటుంబాలకు భరోసా, పంట మార్పిడి, అధిక దిగుబడి తీయు, సమగ్ర సర్వ రక్షణ పంటలకు శ్రీ రామరక్షణ, మెట్ట సేద్యానికి వైద్యం కౌటరు సేద్యం, ప్రస్తుత ప్రభుత్వాలు రైతుల సాగుబడి ఖర్చుల కోసం రైతు బంధు కిసాన్, సమ్మాన్ యోజన పథకాలు ఉన్నాయని కనీసం మద్దతులాంటివి ఉన్నాయని వాటిని ఉపయోగించుకుని రైతులు అభివృద్ధి చెందాలని కోరారు. నకిలీ విత్తనాలు, మందులు, రసీదులు, సాగు చేసే విధానం, రైతు బంధు, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్, రైతు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. రైతులు వాడే ఎరువులను మరియు పంట నష్టాలను మరియు నకిలీ విత్తనాల నుంచి ఎలా సంరక్షించాలని, వాటి ఉపయోగాలపై వివ రించారు. చలికాలంలో పంట పొలాలకు జింక్ లోపం కనబడుతుందని, ఒక ఎకరానికి 2 కేజీ ల జింక్ సల్ఫేట్ వాడాల్సి వస్తుందని చెప్పారు. రైతుల కోసం కొన్ని చట్టాలు సాక్షం చట్టం, భారత సురక్ష చట్టం అని కొన్ని చట్టాలు ఉన్నాయని అగ్రికల్చర్ చట్టాలలో న్యాయ సేవ వ్యవస్థలో రైతులకు వినియోగ రక్షణ చట్టం ఉందని, పారదర్శకంగా అం దరికీ హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పంచాయత్ సెక్రటరీ అంజి, అగ్రిక ల్చర్ ఆఫీసర్ ప్రసాద్, పోలీస్ అధికారి కతలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నింగికి ఎగసిన .. బహుజన కెరటం అర్జున్‌రాజ్



- నివాళులర్పించిన అంబేద్కర్ యువజన సంఘం

మక్తల్ : ఓటుతో బహుజన రాజకీయ అధికారాన్నీ చేజిక్కించుకోవడమే అన్నిటికీ పరిష్కారంగా భావిస్తూ ఆచరణాత్మక రాజకీయ కార్యాచరణ తీసుకుని గ్రామగ్రామాన బహుజన వాదాన్ని ప్రచారం చేస్తూ నడిచి నిలిచిన తొలి తరం అసాధారణమైన వ్యక్తులలో అర్జున్ రాజు ఒకరని చెప్పడంలో అతిశయోక్తి కాదు అని అంబేద్కర్ యువ జన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కుర్మయ్య, బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్‌లు అభిప్రాయపడ్డారు. సోమవారం అర్జున్‌రాజ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో బహుజన వర్గాల్లో సైతం కులపరమైన రాజకీయాలు చేస్తున్న వైనాన్ని అర్జున్‌రాజ్ తో నిరంతరం చర్చ కొనసాగేదని అన్నారు. అర్జున్‌రాజు ఒక సైద్ధాంతిక సిద్ధాంతంలో మహనీయుల అడుగుజాడల్లో నాయకునిగా బలోపేతమైతే ఓటు చైతన్యాన్ని కలిగించుకొని ముందుకు వెళ్లడమే అన్నిటికీ పరిష్కారమని అన్నారు. బహుజన ఓటు ద్వారా ఈ వ్యవస్థను సమూలంగా మార్పు చేయవచ్చని మొండిగా వాదించేవాడని అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు పేర్కొన్నారు. పార్లమెంటరీ రాజకీయాలను ముందుగా నిర్ద్వందంగా వ్యతిరేకించి మాదిగల అస్తిత్వ పోరాటాలను అంటపట్టి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో ఉద్యమ ప్రస్థానంతో అనేక కార్యక్రమాలు నిర్వహించి ఎంఆర్‌పీఎస్ ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించి మాదిగలకు రిజర్వేషన్ సాధనకు కృషి చేశారని ఎంఆర్‌పీఎస్ నాయకులు హన్మంత్ పేర్కొన్నారు. వ్యక్తిగత ఆస్తులు సృష్టించుకోకుండా వేరొకరి గొంతులకు తన శ్రమను ధార పోసి నిస్వార్థంగా జీవించారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిన్న హన్మంత్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సహాయ కార్యదర్శి డోగి గణేష్, నాని, బీఆర్ఎస్ నాయకులు జుట్ల సాగర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అర్జున్ రాజ్‌కు ఘన నివాళి..**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గానికి చెందిన అర్జున్‌రాజ్ మృతి చెందారు. ఈ సందర్భంగా డీఎస్పీ (ధర్మ సమాజ్ పార్టీ) నాయకులు దశరథ్ అడ్వకేట్ మాట్లాడుతూ అర్జున్ రాజ్ అంటరానితనం , అస్పృశ్యతలపై అంబేద్కర్ ఆశయాలను పరిచయం చేయడమే లక్ష్యంగా కొన్నాళ్ల కేఎన్‌పీఎస్ కుల నిర్మూల పోరాట సమితిలో జిల్లా వ్యాప్తంగా బలమైన నాయకుడుగా పనిచే శారన్నారు. ఆ తర్వాత ఎమ్మార్పీఎస్ ఏబీసీడీ వర్గీకరితోనే మాదిగ జాతికి విద్య ఉద్యోగ సమాజం న్యాయమైన పోరాటమని మక్తల్ మండల అధ్యక్షునిగా బలమైన నాయకుడుగా ఉద్యమాన్ని తనదైన రీతిలో ముందుకు తీసుకువెళ్లాడని తెలిపారు. బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా భావించి గ్రామ గ్రామాన బహుజన వాదాన్ని ప్రచారం చేస్తూ నడిచి నిలిచిన తొలి తరం అసాధారణమైన వ్యక్తులలో అర్జున్ రాజు ఒకరు అని అన్నారు. ప్రస్తుతం నారాయణపేట జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి గాని తన అంతిమ ప్రస్థానం ముగిసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు జిల్లా ఇన్చార్జి డేవిడ్ , మాజీ బీఎస్పీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోరి మారెప్ప , ఆర్ఎంపీ రామకృష్ణ , పంచాయతీ కార్యదర్శి రాములు, ఆర్ఎంపీ రామకృష్ణ పల్లె రాజేష్ , ఓబులేష్ , మహారాజ్ , నరసన్న , ప్యాట తిమ్మయ్య. మహిళా సంఘం నాయకురాలు ప్యాట నాగమ్మ, డీఎస్పీ జిల్లా మీడియా కన్వీనర్ కర్ని బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చెన్నపురావు పల్లి గ్రామానికి చెందిన ఎదుర జ్యోతి ఇటీవల మృతి చెందింది. సోమవారం దశదిన కార్యక్రమం సందర్భంగా జ్యోతి భర్త రుద్రంకు మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అనుచరులు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందు వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రావు, నాగరాజు , బత్తుల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల వనరులపై .. జిల్లాలో కేంద్ర పరిశోధన బృందం అధ్యయనం

- అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



నవ తెలంగాణ - కందనూలు

కేంద్ర సెక్రటేరియట్ పరిధిలోని వివిధ శాఖల అసిస్టెంట్ సెక్షన్ అధికారులు జిల్లాలోని 5 గ్రామాల్లో స్థితిగతులపై అధ్యయనం చేయనున్నట్లు నాగర్ కర్నూల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ శిక్షణ అధికారుల బృందం పర్యటనపై కేంద్ర బృందం, జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ అధికారులు జిల్లాలోని నాలుగు మండలాల పరిధి లోని ఐదు గ్రామాల్లో ఎంపిక చేసిన గ్రామాలను సందర్శించి, గ్రామీణ ఆర్థిక, సామాజిక స్థితిగతులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలను ఈ బృందం 5 రోజుల పాటు మానవ వనరులు, వౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాల సరళిని పరిశీలించి మండల, గ్రామ స్థాయి అధికా రులతో సమావేశమై పలు అంశాలపై అధ్యయనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో స్వచ్ఛభారత్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, వివిధ అంశాల వారీగా చేపట్టిన పనులను అదనపు కలెక్టర్ బృందాల సభ్యులకు వివరించారు. కేంద్ర పరిశోధన బృందం నాయ కుడు హనుమంతు నాయకత్వంలోని 5 మంది సభ్యులతో కూడిన 5 బృందాల ద్వారా 26 మంది

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖలకు చెందిన అసిస్టెంట్ సెక్షన్ అధికారులు శిక్షణ నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లాలోని గ్రామాలను సందర్శించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించి వాటిపై నివేదికలు తయారు చేసి పంపుటకు జిల్లాలోని 4 మండలాల పరిధిలోని (5) గ్రామాల్లో పరిశీలించుటకు రావడం జరిగిందన్నారు. చందుపట్ల, గన్యాగుల, అల్లాపూర్, బిజినపల్లి, తెల్కపల్లి గ్రామాలను ఎంపిక చేసి ప్రతి గ్రామానికి (5) మంది అధికారులను (5) రోజుల పాటు ఈనెల 20వ తేదీ సోమవారం నుండి ఈనెల 24వ తేదీ వరకు సందర్శించుటకు అధికారులు కావలసిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వపు శాఖ ల అసిస్టెంట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి లక్ష్మీ నరసింహస్వామి వార్షికోత్సవాలు

తిమ్మాజిపేట : మండలంలోని అప్పాజీపల్లి గ్రామ శివారులో ఉన్న నరసన్న గుట్టపై స్వయంభుగా వెలసిన లక్ష్మీనరసింహ స్వామి వార్షికోత్సవాలు నేటి నుండి బుధవారం వరకు కొనసాగుతాయని ఆలయ ధర్మకర్త చిలుకా రామచంద్రారెడ్డి తెలిపారు. నేడు లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేకం, పుష్పార్చన తులాభారం ప్రత్యేక పూజలు, సుదర్శన హోమాలు బుధవారం చండీ హోమం స్తంభ పూజ సామూహిక వ్రతాలు చేపట్టానున్నారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులతో పాటు అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
మంగళవారం | మే 21, 2024 | www.navatelangana.com


## ఎల్‌ఓసీ లెటర్ అందజేసిన ఎమ్మెల్యే



గట్టు : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. లక్ష10వేల ఎల్‌ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే క్వార్ట ర్స్‌లో గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని బోయల గూడెం గ్రామానికి చెందిన బీ.చిన్నా న్నకు మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన ఎల్‌ఓసీ లెటర్‌ను ఆయన కుటుంబసభ్యులకు అందజేశారు.

## సమస్యల వలయంలో బస్టాండ్

- చిరుజల్లులకే చిత్తడిగా మారుతున్న బస్టాండ్ ప్రాంగణం



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

బస్టాండ్‌లో సమస్యలు తిష్టవేశాయి. రూ. కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రయాణ ప్రాంగణ ఆవరణం మాత్రం దారుణంగా తయారైంది. బస్టాండ్ ప్రాంగణమంతా గుంతలమయంగా మారింది. బస్సులు నిలుపు స్థలంలో చినుకు పడిందంటే బురదమయంగా మారి కనీసం నడవడానికి కూడా కష్టంగా మారింది. ఆర్టీసీ అధికారులు స్పందించి ఆవరణను శుభ్రంగా ఉంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ..
## ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు ఎంపిక పూర్తి

- జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేసేందుకు వివిధ పోస్టులకు వచ్చిన దరఖాస్తుల నుంచి అర్హులైన అభ్యర్థులను నిబంధనల ప్రకారం ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ (స్థానిక సంస్థలు) తెలిపారు. సోమవారం గద్వాలలోని పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయా పోస్టులకు సంబంధించి జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఆదేశాల మేరకు.. అధికారులు అభ్యర్థులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఔట్ సోర్సింగ్ విధానంలో ఎంపిక చేసేందుకు మొత్తం 24 పోస్టులకు గాను 2,370 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఇందులో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు 11 ఉండగా 672 మంది, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు 9 కి గాను 1483 మంది, మూడు ల్యాబ్ అటెండెంట్ పోస్టులకు 201 మంది, ఒక థియేటర్ అసిస్టెంట్ పోస్టుకు 14 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇందులో రోస్టర్ ప్రకారం రిజర్వేషన్ల వారీగా అభ్యర్థులు, మీడియా ప్రతినిధుల సమక్షంలో లాటరీ తీయగా థియేటర్ అసిస్టెంట్ పోస్టుకు ఉషారాణి ఎంపికైంది. ల్యాబ్ అటెండెంట్ పోస్టులకు భవానీ, సమ్రిన్ బేగం, ఎండీ సమీర్ ఎంపికయ్యారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు సులోచన రాణి, పూజిత, జయలక్ష్మి, హారిక, లక్ష్మి, శేఖర్ రెడ్డి, సువర్ణ, యశోద, ప్రసాదరావు, శైలజ, భాస్కర్ ఎంపికయ్యారు. ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు అనిత, సుందర్ రాజు, కళావతి, మంజుల, సుమలత, అన్వర్ భాష, పుష్పలత, ఉమలత, రేపల్లె జనార్దన్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కాంతమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, జిల్లా ఉపాధి కల్పన అధికారిని ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపుటంచునా.. పాఠశాల

- శిథిలావస్థలో పాఠశాల భవనం
- ప్రహరీ లేక విషపురుగుల సంచారం
- పాఠశాల పై పెచ్చులూడుతున్న పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు

నవతెలంగాణ - ఉండవల్లి

విద్యాభివృద్ధికే ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. పాఠశాల పునర్: ప్రారంభానికి ముందే అమ్మ ఆదర్శ పాఠశాల కింద మరమ్మతులు, మూత్రశాలలు, మరుగు దొడ్లు, ప్రహరీలు తదితర పనులు చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. విద్యార్థులకు పుస్తకాలు దుస్తులు పంపిణీ సిద్ధం చేసిన పాఠశాల దుస్థితిపై ప్రత్యేక పెట్టకపోవడంతో పాఠశాలలో స్థితులవస్థకు చేరుకొని ప్రమాదం పొంచి ఉంది. వివరాల్లోకి వెళితే.. ఉండవల్లి మండలంలోని బసాపురం ప్రాథమిక పాఠశాలలో మూడు గదులు ఉన్నాయి. పై పెచ్చులూడి గతంలో విద్యార్థులు స్వల్ప గాయాల పాలయ్యారు. ఈ సారి పైపెచ్చు మెత్తబడి భారీ వర్షాలకు పై కప్పు కు లడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనల మధ్య సదువులు సాగించే దుస్థితి దాపురించింది. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో పాఠశాల అధ్వానంగా తయారైంది. పాఠశాలకు ప్రహరీ లేక విషపురుగులు సంచరిస్తున్నాయని విద్యార్థులు పేర్కొంటున్నారు. పాఠశాల ఆరు బైటా ఉండడంతో విష





పురుగులు పాఠశాలలో ప్రవేశిస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్ష కాలంలో తడిసిన గోడలు, విష పురుగుల మధ్య ఇబ్బందులు ఎదుర్కొంటూ చదువులు సాగించే దుస్థి తి ఏర్పడింది. ఒకటి నుంచి మూడు ఐదు తరగతులు విద్యార్థులు సదువులు సాగిస్తున్న 40 మంది విద్యార్థులు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న పాఠశాల అభివృద్ధికి నోచుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం సమావేశాలు సలహాలు ఇచ్చిన పాఠశాల అభి వృద్ధి కోసం నిధులు ఖర్చు చేయడంలో పట్టించు కోవడం లేదనే విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పం దించి అదనపు తరగతి గదులు నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**వర్షం వస్తే కారుతుంది..**

బసాపురం పాఠశాల వర్షం వస్తే కారుతుంది. విద్యార్థులు కూర్చోవడానికి కూడా వీలుపడని పరిస్థితి. పాఠశాల శిథిలావస్థకు చేరడంతో భారీ వర్షాలు కురిస్తే ప్రమాదం పొంచి ఉన్నది. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకొని పాఠశాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**తాత్కాలిక పనులకే ప్రాముఖ్యత..**

బసాపురం పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎంపిక చేసినప్పటికీ తాత్కాలిక పనులకు మాత్రమే నిధులు మంజూరు చేశారు. ఫ్లోరింగ్ కి వాషింగ్ మాత్రం తప్పా గదుల నిర్మాణాల కోసం నిధులు మంజూరు కాకపోవడంతో పాఠశాలలో సమస్యలు తిష్టవేశాయి. గదుల నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- మండల అభివృద్ధి అధికారి జబ్బార్



నవ తెలంగాణ - ఉండవల్లి

వర్షాల కారణంగా పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని పంచాయతీ కార్యదర్శులు పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని ఉండవల్లి మండల అభివృద్ధి అధికారి జబ్బార్ అన్నారు. సోమవారం అల్లంపూర్ చౌరస్తాలో పరిసరాలను పరిశీలించారు. రోడ్ల వెంబడి చెత్తచెదారని తొలగించేందుకు పారిశుద్ధ్య కార్మికులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్య కూడళ్లలో హోటళ్లు , పరిసర ప్రాంతాల్లోనూ మురికి నీరు నిల్వ చేరి ఈగలు దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని పంచాయతీ కార్యదర్శి వెంటనే పరిసరాలను శుభ్రం చేసే విధంగా చూడాలని కోరారు. డ్రైనేజీలలో మురుగు లేకుండా ఎప్పటికప్పుడు తరలించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూఆర్‌డీ పద్మావతమ్మ పంచాయతీ కార్యదర్శి, స్థానికులు పాల్గొన్నారు.

## నర్సరీలపై శ్రద్ధ తీసుకోవాలి : అంజిరెడ్డి



నవతెలంగాణ - ఉండవల్లి

గ్రామాల్లో నర్సరీలపై నర్సరీ సేవకుడు పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నర్సరీలో మొక్కలు పెంచేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అంజిరెడ్డి కోరారు. సోమవారం మానవపాడు మండల పరిధిలోని చిన్న పోతులపాడు చెండుపాడు నర్సరీలను సందర్శించి అక్కడ మొక్కలు జర్మనేషన్ లేని పరిస్థితులను పరిశీలించారు. అలాగే గ్రామాల్లోని డంపింగ్ యార్డ్ వర్మీకంపోస్ట్ ఎరువలను పరిశీలించారు. డంపింగ్ యార్డ్‌లోనూ చెత్తను వేసి ఎరువు తయారుచేసి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పాటుపడాలని అధికారులకు సూచించారు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లోనూ చెత్త సేకరణ పనులు ప్రతిరోజు జరగాలని, ప్రతి ఇంటి ముందర ఉన్న చెత్త తీసుకువెళ్లి డంపింగ్ యార్డ్‌లో వేయాలని సూచించారు. వర్మీ కంపోస్టు ద్వారా ఎరువులను తయారు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్లో వర్మీకంపోస్ట్ ద్వారా సేంద్రీయ పద్ధతిలో ఎరువులను ఉపయోగించి లాభసాటిగా పంటలు పండించేందుకు మొక్కలకు ఉపయోగపడుతుందన్నారు.

## దరఖాస్తు చేసుకోండి

- ప్రిన్సిపాల్ గుంటి గోపిలత



గట్టు : ఎంపీసీ, బైపీసీ పదో తరగతి పాసైన విద్యార్థులు కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ గుంటి గోపి లత సోమవారం ప్రకటనలో కోరారు. పదవ తరగతి విద్యార్థులు 10వ తరగతి ఆన్లైన్ మార్కుల మెమో, ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మిగితా వివరాలకు 8008530209ను సంప్రదించాలని కోరారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ బీ.ఎం. సంతోష్



నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య శాఖ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమీక్షిస్తూ, రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు కొత్తగా ఏర్పాటైన ఉండవల్లి, కేటీదొడ్డి, ఎర్రవల్లి మండలాలలో పీ హెచ్ సీ ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించి కేటాయించడం జరుగుతుందన్నారు.ప్రైవేటు భవ నాలలో కొనసాగుతున్న సబ్ సెంటర్ల వివరాలు కూడా తెలియ పరిచిన ట్లయితే, కొత్త భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో చేపడుతున్న రాష్ట్ర, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన టీబీ, లెప్రసీ, మలేరియా, ఎయిడ్స్, ఇమ్యునైజేషన్, మాత శిశు సంరక్షణ, సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల పట్ల చేపడుతున్న చర్యలపై వైద్య అధికారులతో సమీక్షించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్ లు,స్కానింగ్ సెంటర్లు, తదితర రిజిస్ట్రేషన్ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారిని డాక్టర్ శశికళ, ఉప వైద్యాధికారి సిద్ధప్ప, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే లక్ష్యాలను ఎంచుకోవాలి : ఎస్పీ




నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థి దశ నుండే జీవిత లక్ష్యాలను ఎర్పర్చుకొని ప్రణాళికతో చదువుతూ ముందుకెళ్లాలని ఎస్పీ రితిరాజ్ విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని గ్రీవెన్స్ హల్‌లో పోలీస్ సిబ్బంది, అధికారుల కుటుంబాలకు చెందిన విద్యార్థులు పది, ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరంలో పాసైన సందర్భంగా వారిని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థితికి చేరాలంటే మనం మంచి అలవాట్లను ఎలా అలవరచుకోవాలనే అంశాలకు సంబంధించి Mitch Albom రచించిన TUESDAYS WITH MORRIE జేమ్స్ క్లియర్ రచించిన అటామిక్ హబిట్స్ అనే బుక్స్‌ను అందజేశారు. అనంతరం విద్యార్థుల గోల్స్ ను అడిగి తెలుసుకొని భవిష్యత్‌లో మంచి లక్ష్యాలను సాధించేందుకు ఎలాంటి చదువులు అవసరం, ఏ విదంగా ముందుకు వెళ్ళాలో విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి మనిషి ఉన్నత లక్ష్యాలను చేరాలంటే అందుకు మంచి అలవాట్లకు జీవితంలో అలవరచుకోవాలనే బుక్స్ ఎంతగానో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. విద్యార్థులు ఆ బుక్స్ ను చదివి మంచి అలవాట్లను అలవరచుకోవాని అన్నారు. ఎవరూ కూడా చదువులో మార్కులు తక్కువ వచ్చాయని బాధపడాల్సిన అవసరం లేదని, ఏ సబ్జెక్టు లో అయిన మార్కులు తక్కువ వచ్చిన అదే సబ్జెక్టును మళ్లీ మళ్లీ సాధన చదితే తప్పకుండా అనుకున్న మార్కులు సాధిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ లాంగ్వేజ్ పై పట్టు సాధించాలని, అది భవిష్యత్ చదువులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని విద్యార్థులకు సూచించారు. అలాగే తల్లి తండ్రులు కూడా పిల్లలకు చదువు విషయంలో స్వేచ్ఛను ఇవ్వాలని తద్వార వారు లక్ష్య సాధనను చేరేందుకు సులభతరం అవుతుందని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తమ పిల్లలను బాగా చది వించి వారికి మంచి భవిష్యత్‌ను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పది, ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పూర్తయిన పోలీస్ కుటుంబాల పిల్లలు, వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు చట్టప్రకారం.. న్యాయం అందించాలి

- ఎస్పీ రితిరాజ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సమస్యల పరిష్కారం కోసం పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు చట్ట ప్రకారం న్యాయం జరిగేలా సమర్థవంతంగా పనిచేయాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 13 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు.అనంతరంసంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకు న్నారో తెలియ జేయాలని ఆదేశించారు. ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోని, నివేదికను అందజేయాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ తగాదాలకు సంబంధించి రెండు , భూ వివాదాలు, గొడవలకు సంబంధించి ఆరు, భార్య భర్తల తగాదాలకు సంబంధించి రెండు, అక్రమ రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఒకటి, తదితర అంశాలకు సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయని తెలిపారు.

## హామీలకే పరిమితమమైన..
## ప్రభుత్వ డిగ్రీ కళాశాల

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలేనా..?
- ప్రైవేట్ డిగ్రీ కాలేజీలే దిక్కు.
- పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా ఉన్నత విద్య
- గత ప్రభుత్వంలో ఏర్పాటు కాని డిగ్రీ కళాశాల
- ఈ ప్రభుత్వంలోనైన ఏర్పాటయ్యేనా..?

నవతెలంగాణ - అయిజ

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు ఏండ్ల తరబడి కలగానే మిగిలిపోతోంది. అనేకమార్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి పలువురు వ్యక్తులు తీసుకెళ్లిన ఏ మాత్రం పట్టనట్లుగా వ్యవహరించారు . గత ప్రభుత్వంలో ఏర్పాటు కాని డిగ్రీ కళాశాల ప్రస్తుత ప్రభుత్వంలోనైనా ఏర్పాటయ్యేనా.. అని స్థానిక విద్యార్థులు ఆందోళన వ్యక్తం స్తున్నారు. కమ్యూనిటీ హాల్స్, పార్టీ కార్యాలయం ఏర్పాటు పై పెట్టిన శ్రద్ధ కళాశాల ఏర్పాటుపై చూపడం లేదన్నా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం వెయ్యిమంది విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసుకుని డిగ్రీ చదవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్తున్న పరిస్థితి . ఎంతో మంది పేద విద్యార్థులు అధిక ఫీజులు చెల్లించలేక అనేకమంది చదువులకు దూరమవుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు విషయమై ప్రజా ప్రతినిధులు, అధికారులు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లీదండ్రులు పేర్కొంటున్నారు. గతంలో ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చినప్పటికీ కళాశాల ఏర్పాటు కాలేదని విద్యార్థులు వాపోతున్నారు. కమ్యూనిటీ హాల్స్, పార్టీ కార్యాలయాల ఏర్పాటుపై పెట్టిన శ్రద్ధ డిగ్రీ కళాశాల ఏర్పాటుపై లేదన్న విమర్శలు లేకపోలేదు. మండల కేంద్రంలో గ్రామ, పట్టణ ప్రజలు చాలామంది రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి. పై చదువులకు పిల్లలను దూరం పంపలేక తల్లిదండ్రులు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేస్తున్నారంటూ విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. వచ్చే 2024-25 సంవత్సరం లో అయిజ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హరీష్ ఒక ప్రకటనలో కోరారు. డిగ్రీ కళాశాల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని , అధిక ఫీజులు కట్టి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో చేరాల్సిన పరిస్థితి నెలకొందని , పేద విద్యార్థులకు విద్యని దూరం చేసే విధంగా ఈ ప్రభుత్వాలు ఉన్నాయని విద్యార్థినీ, విద్యార్థులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండలకేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థులు, కోరుతున్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి..**




అయిజ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని దాదాపుగా ఆరు సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న ఫలితం శూన్యం. అయిజ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల , మూడు ప్రైవేట్ ఇంటర్ కాలేజీలు ఉన్నప్పటికీ దాదాపుగా 800 లేదా 1000 మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ చదవడానికి నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. ప్రైవేట్ డిగ్రీ కాలేజీలలో ఫీజులు కట్టలేక విద్యను మధ్యలోనే నిలిపివేస్తున్న పరిస్థితి. 2024-25 సంవ త్సరం లో అయిజ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.

- హరీష్ ,పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు.

## కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు

- జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్ కుమార్



కందనూలు : నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని పలు హోటళ్లలో, కిరాణా షాపులు మామిడిపండ్ల విక్రయిస్తున్న యజ మానుల దగ్గరికి వెళ్లి కల్తీ ఆహార పదా ర్థాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని హోటల్లు సూపర్ మార్కెట్లో, కిరాణం షాపుల్లో కల్తీ ఆహార పదార్థాలు ఫుడ్ సేఫ్టీ అధికారి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి శాంపిల్స్‌ను సేక రించారు. సేకరించిన పదార్థాలను ల్యాబ్ కు తరలిం చారు. కల్తీ ఆహార పదార్థాలు విక్రయించిన వారిపై కొంతమందికి జరిమా నాలు విధించారు . మామిడి పండ్లు అమ్ముతున్న వారి దగ్గరికి వెళ్లి పండగలో రసాయనాల తో పండ్లు మాగేలా చేస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు.